బీజేపీ పాలనను అంతమొందించాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మార్చి 4 : కేంద్రంలో ఉన్న బీజేపీ దుర్మార్గ పాలనను అంతమొందించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. పాలమూరు న్యాయ యాత్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే పాలమూరు ప్రజా దీవెన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాబర్ ఖాన్, చెన్నయ్య, తిరుపతిరెడ్డి, రఘు, పురుషోత్తంరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఇబ్రహీంపట్నంరూరల్, మార్చి 4 : ఇబ్రహీంపట్నం మండలం సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కృపేశ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, స్పెషల్ అధికారులు, ఆయాశాఖల అధికారులు సకాలంలో హాజరవ్వాలన్నారు.

రేపు మొయినాబాద్‌లో..

మొయినాబాద్, : మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లుగా ఎంపీడీవో సంధ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశం ఎంపీపీ గునుగుర్తి నక్షత్రం అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

సరిపడా తాగు నీరందించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, మార్చి 4 : దండుమైలారం గ్రాహ ప్రజలకు సరిపడా తాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రవణమోని జంగయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో ప్రజల అవసరాల మేరకు నీరు సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాటర్‌గ్రిడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. అసలే ఎండాకాలమని, తాగడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటింటికీ పోలియో చుక్కలు

- డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి
- రెండో రోజు ఇంటింటికీ తిరిగి చుక్కల మందు పంపిణీ

షాద్‌నగర్‌టౌన్, మార్చి 4 : పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లాలని, ఇంట్లోని చిన్నారులకు పోలియో చుక్కలను తప్పకుండా వేయాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి వైద్య సిబ్బందికి సూచించారు. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెల్‌జర్ల సబ్ సెంటర్‌లో సోమవారం ఇంటింటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలియో చుక్కలు వేయడం ద్వారా చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారనే విషయాన్ని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 36956 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్రతి ఒక్కరూ తమ చిన్నారులకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీహరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వెల్‌జర్ల సబ్ సెంటర్‌లో ఇంటింటి పల్స్ పోలియో కార్యక్రమ వివరాలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ విజయలక్ష్మి

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కౌన్సిలర్

చిన్నారులకు చుక్కల మందు వేయించాలి

ఇబ్రహీంపట్నం: చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆదిబట్ల మున్సిపల్ కౌన్సిలర్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆదిబట్లమున్సిపల్ కార్యా లయ ఆవరణలో ఆయన చిన్నారులకు వైద్యారోగ్యశాఖ సిబ్బం దితో కలిసి చుక్కల మందును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

షాద్‌నగర్‌రూరల్, మార్చి 4: మరో కాశీ శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాం చిన ఫరూఖ్‌నగర్ మండలంలోని ఉత్తరరామలింగేశ్వరాలయంలో సోమవారం స్వామి వారి బ్రహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గణపతిపూజ, పుణ్యా హవాచనం, రుద్రహోమం, అంకుర్పాణం వంటి ప్రత్యేక పూజ లను ఆలయ అర్చకులు నిర్వహించారు. మంగళవారం శివపార్వతుల కల్యాణం జరుగనున్నది. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శివకుమార్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తరరామలింగేశ్వర స్వామి

దశల వారీగా మున్సిపాలిటీలో పారిశుధ్య డ్రైవ్

స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

ఇబ్రహీంపట్నం, మార్చి 4 : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో దశలవారీగా పారిశుధ్యంపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 1, 2, 3 వార్డుల్లో పారిశుధ్యంపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో వందశాతం పారిశు ధ్య కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చెక్కులు అందజేత

విద్యార్థులకు చెక్కులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చేవెళ్ల రూరల్, మార్చి 4 : మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులకు కేవీఆర్ ఫౌండేషన్ చేయూతనిస్తున్నది. ప్రైమరీ, జడ్పీ పాఠశాలలకు చెందిన ఒక్కో పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థుల కు రూ.5 వేల చొప్పున చెక్కులు అందజేస్తున్నారు. సోమవారం దామరగిద్ద గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు కేవీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు రూ.5 వేలకు సంబంధించిన చెక్కులను అందజేశారు.

పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

పెద్దఅంబర్‌పేట, మార్చి 4: మున్సిపాలిటీ పరిధి పసుమాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ ప్రతినిధులు అండగా నిలిచారు. సోమవారం విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్‌లు, పన్నులు, పెన్సిళ్లు తదితర వస్తువులు అందజేశారు. విద్యార్థులు చదువులో రాణించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ నాగళ్ల మల్కన్న అన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు అమీర్, విద్యాధర్, ప్రాజెక్టు కోఆర్డినేటర్లు రమేశ్, పూజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెటీరియల్ అందుకున్న విద్యార్థులతో చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ ప్రతినిధులు

ఘనంగా శివపార్వతుల కల్యాణం

పూజలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్, మార్చి 4 : కేశంపేట మండలం, ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలోని శివాలయంలో సోమవారం శివపార్వతుల కల్యా ణాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆలయంలో ఉన్న దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేసి కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణయాదవ్ దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో స్వాములు, నాయకులు పాల్గొన్నారు.

చాప్ కట్టర్లు వాడేందుకు అనుమతులివ్వాలి

షాబాద్ రైతువేదికలో సమావేశంలో మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి

షాబాద్, మార్చి 4: పాడి రైతులు పొలాల వద్ద చాప్ కట్టర్లను వాడుకునేందుకు అధికారులు వెంటనే అనుమతులు ఇవ్వాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాల్లో పాడి రైతులు పొలాల వద్ద చాప్ కట్టర్‌లు ఉపయోగిస్తున్నారని, చాప్‌కట్టర్‌లు వాడుతున్న రైతులపై సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులు జరిమానా వసూలు చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గసభ్యుడు సత్యనారాయణరెడ్డి, రైతులు పొలారం వెంకట్‌రెడ్డి, చంద్రయ్యగౌడ్, చంద్రబాబు, మల్లయ్య, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలి

తహసీల్దార్‌తో మాట్లాడుతున్న కోదండరెడ్డి తదితరులు

యాచారం, మార్చి4: ధరణిలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రధాన దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్యే, ధరణి కమిటీ సభ్యుడు ముదిరెడ్డి కోదండరెడ్డి అన్నారు. ధరణి సమస్యలపై ఆయన సోమవారం తహసీల్దార్ అయ్యప్పతో మాట్లాడారు. ఈ నెల 1నుంచి 9 వరకు పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. రెవెన్యూ అధికారులు పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కమిటీలు వేసి, రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ధరణి కమిటీ సభ్యులు భూమి సునీల్, జీవన్, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి

తహసీల్దార్ గౌతంకుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్, మార్చి 4 : మండలంలోని తోలుకట్టా గ్రామ రెవెన్యూలోని సర్వేనంబర్లు 85, 107లలో ఉన్న అసైన్డ్ భూము లను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్టాలు మార్చి కోట్లు సంపాదిస్తున్నారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాల ని సోమవారం తోలుకట్టా గ్రామస్తులు తహసీల్దార్ గౌతమ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మాణెయ్య, సత్యనారాయణ, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు భుజంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయిరెడ్డిగూడలో ఘనంగా శివస్వాముల పడిపూజ

షాబాద్, మార్చి 4 : మండలంలోని సాయిరెడ్డిగూడ గ్రామం లోని మల్లన్న ఆలయం వద్ద సోమవారం శివస్వాముల పడి పూజ ఘనంగా జరిగింది. శివస్వామి శంకరయ్య నిర్వహించిన పడిపూజకు స్వాములు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గురు స్వామి రచ్చలింగం ఆధ్వర్యంలో పడిపూజ జరిపించారు. అనం తరం స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

ఆమనగల్లు, మార్చి 4 : ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తల్లోజు రామకృష్ణ తండ్రి రామస్వామి ఇటీవల అనారోగ్యంతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానా యక్ సోమవారం తల్లోజు రామకృష్ణ, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, పంతూనాయక్, రమేశ్ నాయక్, మల్లేశ్‌నాయక్, గణేశ్‌నాయక్ ఉన్నారు.

జీఎస్ఐ పరిశోధనలు దేశానికి పట్టుగొమ్మలు

మన్సూరాబాద్: జీఎస్ఐ పరిశోధనలు దేశానికి పట్టుగొమ్మలని, దేశంలోని బంగారం, వజ్రం, బొగ్గు మొదలైన వాటిపై శోధించేందుకు జీఎస్ఐ క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేస్తుందని జీఎస్ఐ మాజీ డైరెక్టర్ జనరల్ ఎం.రాజు తెలిపారు. బండ్లగూడలోని జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ కార్యాలయంలో సోమవారం సంస్థ అదనపు డైరెక్టర్ జనరల్, హెడ్ సీహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జీఎస్ఐ 174వ వ్యవస్థాపక వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. పరిశోధనల్లో ఉద్యోగులు ఎంతో కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధికి పాటు పడుతున్నారని అన్నారు. జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆదర్ల మహేశ్, రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణతో పాటు 86 మంది ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీఎస్ఐ డీడీజీలు ఎల్‌పీ సింగ్, అంశుమన్ ఆచార్య, ఎస్ఎన్ పాత్ర, డైరెక్టర్లు ఎంఎల్ దొర, అనుప్ ఎన్ కాంబ్లే, పీవీఎస్ఎస్ఆర్ శర్మ, ఎస్‌కే నాయక్, జి.రమేశ్, హర్మోహన్‌మిశ్రా, ఎస్.తారకేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జీఎస్ఐటీఐ వ్యవస్థాపక దినోత్సవం

నాగోల్ డివిజన్ బండ్లగూడలోని భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జీఎస్ఐటీఐ) కార్యాలయంలో సంస్థ 174వ వ్యవస్థాపక వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.

సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ డాక్టర్ మాధ్యూ జోసెఫ్ మాట్లాడుతూ.. ప్రస్తుత డిమాండ్లు, సవాళ్లను ఎదుర్కోవడానికి ఖనిజ పరిశోధన రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ఎంతో అవసరమని తెలిపారు. దేశ నిర్మాణానికి జీఎస్ఐ ఎంతో కృషి చేసిందని తెలిపారు. సంస్థను ముందుకు తీసుకెళ్లడంలో శాస్త్రజ్ఞుల కృషి ఎంతో ఉన్నదని అన్నారు. వేడుకల్లో హైదరాబాద్ భాష్యం పాఠశాల ఉపాధ్యాయులు జీఎస్ఐటీఐలో రాక్‌గార్డెన్, మ్యూజియాన్ని సందర్శించారు. కార్యక్రమంలో టెక్నికల్ కోఆర్డినేషన్ డైరెక్టర్ ఎస్‌పీ భూటియా, ప్రజాసంబంధాల అధికారి మల్లేశ్ గంజి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఐటీఐ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ డాక్టర్ మాధ్యూ జోసెఫ్

ఇష్టపడిన మహిళ మాట్లాడటం లేదని.. యువకుడి ఆత్మహత్య

పెద్దఅంబర్‌పేట, మార్చి 4: ఇష్టపడిన మహిళ మాట్లాడటం లేదనే మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్‌కు చెందిన ఎస్కే ముక్రంషేక్ (25) బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ముక్రం గతంలో ఓ అమ్మాయిని ప్రేమించాడు. కానీ, ఆ యువతికి వేరే వ్యక్తితో పెండ్లి కావడంతో ఆమెతో మాట్లాడడం మానేశాడు. అయితే కొంతకాలానికే ఆ యువతి విడాకులు తీసుకోవడంతో మళ్లీ మాటలు కలిపాడు. తరచూ ఫోన్‌లో మాట్లాడేవాడు. ఇటీవల ముక్రంతో ఆ మహిళ సరిగా మాట్లాడడంలేదు. దీంతో మనస్తాపానికి గురైన అతడు సోమవారం రాత్రి నిద్రపోకుండా బయట తిరగడంతో నిద్ర పోవాలని కుటుంబసభ్యులు సూచించారు. గదిలోకెళ్లిన అతడు తెల్లవారుజామున చూసేసరికి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని విగతజీవిగా కనిపించాడు. ప్రేమ, ఇష్టాల గురించి స్నేహితుల ద్వారా తెలిసిందని, ముక్రం తండ్రి జిలానీ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మండలంలోని మంగళపల్లి గ్రామంలో ని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. –ఆమనగలు, మార్చి 4

ఫిలిం సిటీలో ఉద్యోగి ఆత్మహత్య!

పెద్దఅంబర్‌పేట, మార్చి 4: పనిచేస్తున్న చోటే నాలుగో అంతస్తు నుంచి దూకి ఓ ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తున్నది. ఈ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని రామోజీ ఫిలింసిటీలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హయత్‌నగర్ కుంట్లూరుకు చెందిన యెర్రగొల్ల శ్రీనివాస్‌కు పదేండ్ల కిందట సాయి కుమారి (34)తో పెండ్లి జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాయికుమారి తొమ్మిదేండ్ల నుంచి రామోజీ ఫిలిం సిటీలో కాల్‌సెంటర్ ఉద్యోగం చేస్తున్నది. ఎప్పటిలాగే సోమవారం ఉదయం 6 గంటల షిఫ్టులో పనిచేసేందుకు రామోజీ ఫిలిం సిటీకి సంస్థకు చెందిన బస్సులో వెళ్లింది. ఈనాడు భవనంలోని నాలుగో అంతస్తు నుంచి కిందపడి చనిపోయింది. హెచ్‌ఆర్ విభాగం నుంచి వచ్చిన సమాచారంతో అక్కడకు చేరుకోగా.. సాయికుమారి చనిపోయి కనిపించిందని ఆమె భర్త శ్రీనివాస్ తెలిపారు. రెండ్రోజులుగా ఆఫీసులో పని ఒత్తిడి పెరిగిందని సాయికుమారి తెలిపినట్టు చెప్పారు. ధైర్యంగా ఉండాలని చెప్పి ఆదివారం సాయంత్రం బయటకు సైతం వెళ్లి వచ్చామని, ఇంతలోనే ఇలా జరిగిందని వాపోయారు. భార్య చావుకు కారణమైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పశువులకు టీకాలు వేయించాలి

ఆమనగల్లు, మార్చి 4 : పశువులకు గాలికుంటు వ్యాధి నివా రణకు టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి విజయ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి ఈ నెల 26 వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సోమ వారం ఆమనగల్లులో మొత్తం 347 (ఆవులు–322, గేదెలు–25) పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు ఆయన చెప్పారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

ఉచిత బస్‌పాస్‌లను అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మంచాల, మార్చి 4 : మంచాల గ్రామంలో సోమవారం దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లను ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో అంజయ్య, శివరాజ్, శంకరయ్య, బాల్‌రాజ్, స్వరూప, యాదమ్మ, బుచ్చిరెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి

కొత్తూరు, మార్చి 4 : కదులుతున్న రైలు నుంచి జారి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ ఎంటీసీఎల్ గోదాం సమీపంలో సోమ వారం జరిగింది. రైల్వేహెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కథనం ప్రకా రం.. సోమవారం ఉదయం 8:50 గంటల సమయంలో గుర్తు తెలియని ఓ రైలు నుంచి ఓ వ్యక్తి జారి కింద పడడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గ్రే కలర్ ప్యాంటు, గ్రీన్ కలర్ షర్టు, మెరూన్ కలర్ టీ షర్టు ధరించి ఉ న్నాడు. కుడి చేతికి రాగి కడెం ఉన్నది. తిమ్మాపూర్ స్టేషన్ మా స్టర్ విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ రైల్వే పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో భద్రపరిచారు. వివరాలు తెలిస్తే 94414 07039, 98480 90426 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

11 వరకు దరఖాస్తు చేసుకోండి

చేవెళ్లటౌన్, మార్చి 4: చేవెళ్ల మాడల్ స్కూల్లో 6, 7, 10 తరగతి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ టేనవతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 6, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు ఆన్‌లైన్‌లో ఈ నెల 11న దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న ఉంటుందన్నారు.

7 నుంచి రామేశ్వరానికి ప్రత్యేక బస్సులు

షాద్‌నగర్‌టౌన్, మార్చి 4 : మహాశివరాత్రిని పురస్కరించుకుని షాద్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి రామేశ్వరానికి ఈ నెల 7, 8, 9 తేదీల్లో ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డీఎం ఉష సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చిత్తాపూర్‌లో క్రికెట్ టోర్నీ ప్రారంభం

మంచాల, మార్చి 4 : మండలంలోని చిత్తాపూర్‌లో సీపీఎల్ క్రికెట్ టోర్నీని సోమవారం గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం జిల్లా మాజీ చైర్మన్ జంగయ్య ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్, గ్రామస్తులు భాషయ్య, రాంరెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.